**ప్రెస్ విడుదల**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులుమరియువృద్ధుల సహాయ సంస్థ (APDASCAC), విజయవాడ**

---

## దివ్యాంగులకు రెట్రోఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనాల(ముడుచక్రల మోటార్ వాహనాలు ) మంజూరు కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

***(దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 25 .11.2025)***

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దివ్యాంగుల స్వతంత్ర చలనశీలత, ఆత్మనిర్భరత మరియు సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికిలోకోమోటర్ దివ్యాంగులు (Orthopedically Handicapped) కలిగిన అర్హులైన వ్యక్తుల నుండి 100% సబ్సిడీతో రెట్రోఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనాల (ముడుచక్రల మోటార్ వాహనాలు ) మంజూరు పథకంకిందఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.ఈ పథకం G.O.Ms.No.10, మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ (Prog.II) శాఖ, తేదీ 22.03.2021 ప్రకారం అమలు చేయబడుతుంది.

అర్హత ప్రమాణాలు:

- 25.11.2025 నాటికి 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సుకలిగి ఉండాలి.
- ఒకటి లేదా రెండు కింద భాగాలు (లోయర్ లింబ్స్) ప్రభావితమై 70% లేదా అంతకంటే ఎక్కువ లోకోమోటర్ వికలాంగత (Orthopedically Handicapped) ఉండాలి.
- వార్షిక కుటుంబ ఆదాయం ₹3,00,000/- కంటే ఎక్కువ కాకూడదు.
- అభ్యర్థిఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారుకావాలి.
- అనుకూల వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.
- ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా ఇంతకుముందుఏ మోటరైజ్డ్ వాహనాన్ని పొందకూడదులేదా తన పేరుపై వాహనం ఉండకూడదు.
- ఈ ప్రయోజనం జీవితంలో ఒక్కసారి మాత్రమేపొందగలరు.
- సహాయ ఉపకరణములుతో నడవని వారు అర్హులు కారు.

అర్హులైన వర్గాలు:

1. గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటే పై స్థాయి కోర్సులు రెగ్యులర్ పద్ధతిలో చదువుతున్న విద్యార్థులు.
2. స్వయం ఉపాధి, వ్యవసాయం&అనుబంధ రంగాలు లేదా కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉన్న జీతం/వేతనం ఉద్యోగులు (కనీసం 10వ తరగతి విద్యార్హతతో).

అర్హులైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులు & వృద్ధులసహాయ సంస్థ (APDASCAC) అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు:www.apdascac.ap.gov.in

జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తులు పరిశీలించబడతాయి.ఈ కమిటీకి జాయింట్ కలెక్టర్ అధ్యక్షత వహిస్తారు. వాహనాల మంజూరు బడ్జెట్ లభ్యతపై ఆధారపడిఉంటుంది.

దరఖాస్తుతో జత చేయవలసిన స్వీయ ధృవీకృత పత్రాలు:

1. వికలాంగుల ధృవపత్రం (SADAREM / జిల్లా వైద్య బోర్డు)
2. ఆధార్ కార్డు
3. ఎస్.ఎస్.సి. సర్టిఫికేట్
4. కుల ధృవపత్రం (వర్తిస్తే)
5. తాజా ఆదాయ ధృవపత్రం
6. బోనాఫైడ్ సర్టిఫికేట్ (విద్యార్థుల కోసం) / ఉపాధి ధృవపత్రం (స్వయం ఉపాధి లేదా ఉద్యోగుల కోసం)
7. పాస్‌పోర్ట్ సైజు ఫోటో
8. ఇంతకు ముందు వాహనం పొందలేదని స్వీయ ప్రకటన

ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 25 నవంబర్ 2025

వివరాలు, మార్గదర్శకాలు మరియు ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం సందర్శించండి:**www.apdascac.ap.gov.in**

**మేనేజింగ్ డైరెక్టర్**

**ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులు & వృద్ధుల సహాయ సంస్థ**

**(APDASCAC)/ డైరెక్టర్,WDA,TG&SC**

**ఆంధ్రప్రదేశ్.**